19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 05 జూన్ 2025 పేజీలు : 8



### ప్రజాభివృద్ధి సంక్షేమమే

## కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

**-కోరుట్లలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూన్ 4:** ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణ జివిఎస్ గార్డెన్ లో పట్టణానికి చెందిన 33 వార్డుల ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పట్టణానికి చెందిన 33 వార్డుల్లో అర్హులైన 502 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయకుండా కేవలం తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే పంపిణీ చేసిందన్నారు. కోరుట్ల పట్టణంలో కేవలం -మిగతా 2లో

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి



**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 4 :** భూసమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి నూతన రెవెన్యూ చట్టం తీసుకువచ్చిందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. భూభారతి చట్టం అమలులో బాగంగా ధర్మపురి మండలం దోనూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని సదస్సుకు వచ్చిన ప్రజల భూ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేసుకొని వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తదుపరి సమస్యల పరిష్కారానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలు ఏమి ఉన్న దరఖాస్తు చేసుకోవచ్చునని, భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిందే భూ భారతి చట్టమని, అందులో భాగంగా బుగ్గారం మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి విజ్ఞాపనలు, సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందని, ప్రజలు ఇట్టి రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ సుమన్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల లావణ్య లక్ష్మణ్, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దినేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన

## దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 4:** జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి వెనువెం టనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవా రం హుజురాబాద్ మండలం కనుకుల గిద్దె గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం గ్రామ రెవెన్యూ సదస్సుకు జిల్లా కలెక్టర్ హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించ నుందని అన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పక్కాగా రికార్డు నమోదు చేయాలని అన్నారు. తహసీ ల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖా స్తులను వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. కనుకుల గిద్దె గ్రామానికి చెందిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారు లకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. స్వీకరించిన దరఖా స్తులకు రసీదులు ఇవ్వాలని ఆదేశిం చారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్ట ర్లను కలెక్టర్ పరిశీలించారు. సమస్యల వారీగా అర్జీలను విభజించాలన్నారు.

### భూభారతి రెవెన్యూ సదస్సును

## పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 4:** ఎండపల్లి మండలంలోని గొడిశెలపేట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని భూ సమస్యలేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం%-%2025 మరియు భూభారతి నియమావళి%-%2025 అమలుకు సంబంధించి జూన్ 3, 2025 నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేయబడ్డాయన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు. జగిత్యాల జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ లోని అన్నీ మండలాల రెవెన్యూ గ్రామాలలో జూన్ 3, 2025 నుండి జూన్ 20, 2025 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ సదస్సులలో అధికారులు గ్రామాల వారీగా సందర్శించి, రైతుల భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారని, రైతులు తమ భూ సమస్యల దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలను సమర్పించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లాలో జూన్ 3 నుండి జూన్ 20 వరకు జరగబోయే రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ రెవెన్యూ గ్రామాల వారీగా రూపొందించాలని, మరియు అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎండపల్లి తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీఓ నరేష్, ఆర్ఐ అన్వేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి, ఫోన్ బాధితుడికి అప్పగింత



**చురకలు విలేఖరి, కరీంనగర్, జూన్, 04:-** కాటా అజయ్ తీగలగుట్టపల్లి అనునతడు అందాజా సంవత్సరం అనగా జూన్ 2024 లో తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోగా కరీంనగర్ రూరల్ పోలీస్ వారు విచారణ నిర్వహించి అట్టి మొబైల్ ను పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి రికవరీ చేసి సంబంధిత బాధితుడికి ఈ రోజు అనగా ఈ రోజున అట్టి ఫోన్‌ను ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా ఓనర్ కి అప్పగించనైనది మరియు ఇందులో విశేషంగా కృషి చేసిన విశ్వా తేజ కానిస్టేబుల్ ని ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అభినందించడం జరిగింది.

## ఇసుక అక్రమ రవాణాదారుని బండోవర్

**చురకలు విలేఖరి కరీంనగర్, జూన్, 04:** - కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తమ ట్రాక్టర్ నందు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన బోనగిరి చిరంజీవి తండ్రి కనుకయ్య , వృత్తి :- డ్రైవర్ అఫ్ ట్రాక్టర్ గొల్లపల్లి గ్రామం మరియు తన యజమాని ఎలవేని అనిల్ తండ్రి కొండయ్య నివాసం గొల్లపల్లి గ్రామం మరొకసారి ఎలాంటి చట్ట వ్యతిరేక చర్య చేపట్టకుండా ముందస్తుగా తహసిల్దార్, కరీంనగర్ రూరల్ ముందు హాజరు పరిచి, లక్ష రూపాయల పూచికత్తు పై బైండ్ ఓవర్ చేయనైనది. ఇకపై ఇసుక అక్రమ రవాణా చేస్తూ దొరికినట్లైతే అట్టి వ్యక్తులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించడం జరిగింది.

## డిలిమిటేషన్ను శాస్త్రీయబద్ధంగా జరుగలేదని తెల్చిన హరిశంకర్

**కరీంనగర్, జూన్ 4(చురకలు న్యూస్):** కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు డిలిమిటేషన్ను శాస్త్రీయబద్ధంగా జరుగలేదు అని తెల్చిన బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. మీ సేవా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,60 డివిజన్లను 66 డివిజన్లుగా శాస్త్రీయత లేకుండా ముసాయిదా తయారు చేశారు.ఇందుకోసం టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు చివరకు ఐఏఎస్ అధికారులను సైతం తప్పుదారి పట్టించారు.దీని వెనుక ఎవరున్నారో అధికారులు చెప్పాలన్నారు. డివిజన్ లలో లేని ఓట్లను కలిపి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. సాంకేతికత ఎంత పెరిగినా బౌండరీస్ సరిగ్గా ఏర్పాటు చేయలేదు, దీని పై కేంద్రమంత్రి బండి సంజయ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్లు సమాధానం చెప్పాలన్నారు.మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన ముసాయిదా జాబితా చూస్తే ఆశ్చర్యంగా ఉందని టౌన్ ప్లానింగ్ అధికారులకు నగరంపై పట్టు లేనట్టుగా కనిపిస్తోంది అధికారులు తయారుచేసిన తప్పుడు ముసాయిదా జాబితా పై ఐఏఎస్ అధికారులు గుడ్డిగా ఎలా సంతకం చేశారో అర్థం కావడం లేదన్నారు.ముసాయిదా జాబితాలో పారదర్శకత కొరవడింది వంద ఫీట్ల రోడ్డు 60 ఫీట్ల రోడ్లు హద్దులుగా డివిజన్ లను విభజించాలి. కానీ ఎక్కడా ఫాలో అయినట్టు కనిపించడం లేదు కాంగ్రెస్ బిజెపిలకు ఓటమి భయం పట్టుకుందన్నారు.బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్ గొప్ప నగరంగా అభివృద్ధి చెందిందని 2020 మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి 13 గెలిస్తే, కాంగ్రెస్ సున్నా స్థానాలకు పరిమితమైంది ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు సున్నా బిజెపి సింగిల్ డిజిట్ కే పరిమితమవుతుందన్నారు.

### ప్రజాభివృద్ధి సంక్షేమమే

# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి....** 80 ఇల్లు మాత్రమే మంజూరు చేయగా అది కూడా తమ నాయకులకు కార్యకర్తలకు కట్టబెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు. కాంట్రాక్టర్ల బ్రిడ్జి నిర్మాణం కేవలం ఎన్నికల్లో ఓట్లు దండు పోవడం కోసం తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసి ఇచ్చింది కానీ గెలిచిన తర్వాత బ్రిడ్జి నిర్మాణం ఊసే లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 నెలల వ్యవధిలోనే 6 కోట్ల 80 లక్షల రూపాయల మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణ పనులకు పునాది వేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో వార్డు ఆఫీసర్ల కృషి అభినందనీయమన్నారు. ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాజీ మంత్రి రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 5000 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం 80 మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా పట్టణంలోని 33 వార్డుల ద్వారా 502 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్నామన్నారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు రాని వారు ఉంటే వారికి కూడా త్వరలోనే అందేలా కృషి చేస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు

**జమ్మికుంట, జూన్ 4 (చురకలు న్యూస్) :** అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని దశాబ్ద కాలంగా పేద ప్రజలు సొంతింటి కోసం ఎదురుచూస్తున్న కలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని చల్లూరు, నరసింహుల పల్లె గ్రామాలలో అర్హులైన 54 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను స్థానిక నేతలతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని గత ప్రభుత్వ హయాంలో ఒక్క నిరుపేదకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాలేదని కాంగ్రెస్



అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా ఇల్లులేని ఎంతోమంది నిరుపేదలు నిలువ నీడ కోసం గత ప్రభుత్వం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన వారికి న్యాయం జరగలేదని ప్రజాపాలనలో అర్హులైన లబ్ధిదారులకు మొదటి విడతలు ఇందిరమ్మ ఇండ్లను అందించి వారి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని ఆయన తెలిపారు. మొదటి విడతలో వచ్చినవారు సక్రమంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని అర్హులైన మరి కొంతమందికి తర్వాత విడత లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు సంబంధించిన స్థలంలో కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ జిల్లా నాయకులు సాయిని రవి తో పాటు స్థానిక కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

### సైదాపూర్ ఘటనపై

# సిపి గౌస్ ఆలం ఐపీఎస్ చర్యలు

**జమ్మికుంట, జూన్ 4 (చురకలు న్యూస్):** గత నెల 08వ తేదీన సైదాపూర్ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన నివేదిక ఆధారంగా సంబంధిత పోలీస్ సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.గత నెల 08వ తేదీన సైదాపూర్ పోలీస్ స్టేషన్ ప్రొబెషనరీ ఎస్సై అగస్త్య భార్గవ్ కానిస్టేబుళ్లు ఆకాష్, అజయ్ రోజువారి విధుల్లో భాగంగా సైదాపూర్ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో హుస్నాబాద్‌కు చెందిన బత్తుల మహేందర్ ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, మహేందర్ పోలీసులతో వాదనకు దిగి, దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం



కలిగించాడని కానిస్టేబుల్ అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా, వాహనదారుడు బత్తుల మహేందర్ ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ గారికి ఫిర్యాదు చేశారు. దీనిపై ఏసీపీ హుజురాబాద్‌ను పూర్తి స్థాయిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు.ఏసీపీ హుజురాబాద్ సమర్పించిన నివేదిక ఆధారంగా, వాహన తనిఖీలు జరుగుతున్నప్పుడు వాహనదారుడు బత్తుల మహేందర్ తన వాహనాన్ని ఎందుకు ఆపారని ప్రశ్నిస్తూ, పోలీసులను దూషిస్తూ, విధులకు ఆటంకం కలిగించారని, ఈ క్రమంలో పోలీసులు వాహనదారుడికి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుందని, పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు అవసరానికి మించి బలప్రయోగం చేసారని తేలిందన్నారు.అయితే, బాధితుడి నుంచి అందిన ఫిర్యాదు మేరకు బాధితుడికి న్యాయం చేసేందుకు గాను, ఆ రోజు విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు ఆకాష్ మరియు అజయ్‌లపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా వారికి ఛార్జ్ మెమో జారీ చేసి పోలీస్ స్టేషన్ విధులనుండి తప్పిస్తూ హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఇక ట్రైనీ ఎస్సై అగస్త్య భార్గవ్‌పై క్రమశిక్షణా చర్యల నిమిత్తం మల్టీ జోన్ ఐజీపీ గారికి నివేదిక కూడా పంపినట్లు తెలిపారు.ఈ ఘటనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వార్తల్లో వస్తున్న కథనం పూర్తి అవాస్తవం అని కమిషనర్ స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని, తప్పు చేసిన వారికీ శిక్ష తప్పదని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పునరుద్ఘాటించారు.

# జర్నలిస్టుల భద్రతే టీయూడబ్ల్యూజే(ఐజేయు) ధ్యేయం

**- ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు**

**- ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్**



**చురుకలు ప్రతినిధి మెట్ పల్లి, జూన్ 4 :** జర్నలిస్టుల భద్రతే టీయూడబ్ల్యూజే(ఐజేయు) ధ్యేయం అని జర్నలిస్టుల భద్రత కొరకే ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు చేస్తున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ అన్నారు.ప్రతినెలా నాలుగవ తారీఖున జరిగే సాధారణ సమావేశం బుధవారం రోజున ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మహ్మద్ అజీమ్ లు మాట్లాడుతూప్రెస్ క్లబ్ సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా సభ్యులందరికీ 15 లక్షల రూపాయల పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించడం జరిగింది. ఇట్టి ఇన్సూరెన్స్ లోని ప్రయోజనాలు యాక్సిడెంటల్ డెత్ కి 15 లక్షలు, శాశ్వత వైకల్యం చెందిన వారికి 15 లక్షలు, పాక్షిక శాశ్వత వైకల్యం చెందిన వారికి 15 లక్షలు, అత్యవసర వైద్యానికి లక్ష రూపాయలు, విద్యా ప్రయోజనానికి లక్ష రూపాయలు, వివాహ ప్రయోజనానికి లక్ష రూపాయలు, అంత్యక్రియల ఖర్చుకు 5000 రూపాయలు, ఏదైనా ఎముకలు విరిగినప్పుడు 25 వేల రూపాయలు, కాలిన గాయాలకి 10000 రూపాయలు, పాలసీదారుడు కి హాస్పిటల్ లో రూమ్ కోసం రోజుకి ?1000 రూపాయలు చొప్పున 15 రోజుల వరకు ఇవ్వడం జరుగుతుంది. ఐసీయూలో ఉన్న పేషెంట్ కోసం రూమ్ కి 2000 రూపాయల చొప్పున 15 రోజుల వరకు ఇవ్వడం జరుగుతుంది. ఇలాంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్న స్కీమ్ సభ్యులందరికీ చేయించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పానుగంటి మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, విజయసాగర్, సభ్యులు ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు



**చురుకలు ప్రతినిధి మెట్ పల్లి , జూన్ 04 :** 100 ప్రణాళికలో భాగంగా మెట్ పల్లి పట్టణములో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పట్టణంలోని త్రాగునీటి ఫిల్టర్ బెడ్ వద్ద త్రాగునీరు క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ, మెట్ పల్లి పట్టణంలోని తాగునీటి ఫిల్టర్ బెడ్ వద్ద తాగునీటి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించడం జరిగిందని మరియు ప్రతి వార్డులో త్రాగునీటి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలిపినారు ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ వేయాలని సిబ్బందికి ఆదేశించడం జరిగిందని తెలిపినారు ఫిల్టర్ బెడ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశించినారు పట్టణంలో వాటర్ లీకేజీలు ఎక్కడైనా ఉంటే వెంటనే చేపట్టాలని తెలిపినారు వాటర్ ట్యాప్ కనెక్షన్ ఆన్లైన్ కానటువంటివి ప్రతిరోజు ఆన్లైన్ చేయాలని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో ఏఈ దీపక్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ ఇంచార్జ్ పిట్టర్ ఆకుల నరసయ్య పాల్గొన్నారు.

## తాహసిల్దార్‌ను సన్మానించిన

# ఆర్యవైశ్య సంఘ నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (04):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలనికీ నూతనంగా విచ్చేసిన తహశీల్దార్ వరప్రసాద్ ను బుధవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో మెట్ పల్లి పటణ అధ్యక్షులు మైలారపు రాంబాబు శాలువతో సన్మాణం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘ కార్యదర్శి ఎల్మీ రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కోత్త నవీన్, వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్, వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్, యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్నాథ్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి భూ భారతి సదస్సు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (04):** సమస్యల పరిష్కారానికి భూ భారతి సదస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని భూ సమస్యలు ఉంటే భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని జగిత్యాల ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ వరప్రసాద్ అన్నారు. బుధవారం మండలం లోని అమ్మకపెట్,యామపుర్ గ్రామాల్లో రెండు బృందాలు గా భూ బారతి సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు మండల రైతులు ఎదైన భూ సమస్య ఉంటే గ్రామల వారిగా నిర్వహిస్తున్న భుభారతి సధస్సులలో దరకాస్తు చేసి రసీదు తీసుకోవాలని, సమస్యలుఉన్న భూముల దరకాస్తులు పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.రైతులు నుండి పలు దరకాస్తు లు స్వికరించారు.ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశిరెడ్డి బస్కార్ రెడ్డి, ఎలాల వెంకట్ రెడ్డి, రావుల గణేష్ ,రైతులు ,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగామాత శివపార్వతుల కళ్యాణం



**చురుకలు ప్రతినిధి మెట్ పల్లి , జూన్ 04 :** వెంపేట గ్రామంలో 19వ గంగామాత శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్. ఈ కార్యక్రమంలో కల్లెడ గంగాధర్,పల్లికొండ గంగా నరసయ్య, సుంకేటా ముత్యాలు, కల్లెడ ధర్మయ్య,పల్లికొండ మురళీ, పల్లికొండ శ్రీను,కల్లెడ నరేశ్ గంగపుత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నెరెళ్ళ వారి 72వ కళ్యాణ కానుక అందచేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (04):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మపుర్ గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ నెరెళ్ళ హేమలత - దేవేంధర్ లు అందచేస్తున్న తమ ఉరి అడ్డబిడ్డ నెరెళ్ళ వారి కళ్యాణ కానుక ను బుధవారం బోడ రాజయ్య - సునీత దంపతుల కుమార్తె ప్రియ- రాజేష్ ల వివాహనికీ రుపాయలు 5016/- చెక్కును ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు దంపతులకు అందచేశారు. ఇప్పటికీ 72 వ కళ్యణ కానుకను అందచేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెరెళ్ళ దేవేంధర్, బోడ రమేష్, బాస మురళి ,సల్ల గంగనర్సయ్య, రాజేషుని కిషన్, టేకులపల్లి రాజేంధర్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

**- సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**కోరుట్ల జూన్ 4 :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హెచ్చరించారు.బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం పై అవగాహన సమావేశంను నిర్వహించారు..ముఖ్య అతిథిగా పాల్గొన్న హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలు చట్టంలో ఉందన్నారు.చట్టం లోని ముఖ్య అంశాలను వాల్ పోస్టర్లు,కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం కార్యవర్గాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,,కోశాధికారి ఎన్ లక్ష్మీ నారాయణ, అసోసి యేట్ అధ్యక్షుడు రాజేశ్వర్,గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,జిల్లా సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్‌గా గజభింకర్ వెంకటేష్



**చురుకలు ప్రతినిధి మెట్ పల్లి , జూన్ 04 :** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి లీగల్ అడ్వైజర్ గా గజాభింకర్ వెంకటేష్ ను నియమించినట్లు అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పానుగంటి మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, విజయసాగర్, సభ్యులు ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టర్‌కు విప్ అభినందన



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 4:** ఉత్తరఖండ్ ఆసియా గేమ్స్ పవర్ లిఫ్టింగ్ 52 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన ధర్మపురి పట్టణానికి చెందిన శ్యాంరావు ఐశ్వర్యను మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభినందించారు. ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఐశ్వర్యను విప్ లక్ష్మణ్ కుమార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘనబట్ల దినేష్,వేముల రాజేశ్,చిపిరిశెట్టి రాజేష్ తదితరులున్నారు.

# ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**
**-కోరుట్లలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూన్ 4:** ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్ లో పట్టణానికి చెందిన 33 వార్డుల ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పట్టణానికి చెందిన 33 వార్డుల్లో అర్హులైన 502 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయకుండా కేవలం తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే పంపిణీ చేసిందన్నారు. కోరుట్ల పట్టణంలో కేవలం 80 ఇల్లు మాత్రమే మంజూరు చేయగా అది కూడా తమ నాయకులకు కార్యకర్తలకు కట్టబెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు. కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కేవలం ఎన్నికల్లో ఓట్లు దండు పోవడం కోసం తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసి ఇచ్చింది కానీ గెలిచిన తర్వాత బ్రిడ్జి నిర్మాణం ఊసే లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 నెలల వ్యవధిలోనే 6 కోట్ల 80 లక్షల రూపాయల మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణ పనులకు పునాది వేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో వార్డు ఆఫీసర్ల కృషి అభినందనీయమన్నారు. ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాజీ మంత్రి రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 5000 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం 80 మాత్రమే మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా పట్టణంలోని 33 వార్డుల ద్వారా 502 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్నామన్నారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు రాని వారు ఉంటే వారికి కూడా త్వరలోనే అందేలా కృషి చేస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 4:** జగిత్యాల పట్టణంలోని వాణి నగర్, బీట్ బజార్, బోయవాడ, పురాణిపేట గంగమ్మ తల్లి బోనాల సందర్భంగా బుధవారం ఉప్పరిపేట్ గంగమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్, అనురాధ అరుణ శంకర్, అంజయ్య, గంగపుత్ర సంఘ కుల నాయకులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 4 :** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 24 మంది లబ్దిదారులకు రూ.6లక్షల 15 వేల 500 విలువ గల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటిసి సెంటర్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 4 :** జగిత్యాల పట్టణంలోని టిఆర్ నగర్ లో రూ.29 కోట్లతో నిర్మిస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్( ఏటిసి) నిర్మాణ పనులను బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్-జగిత్యాల రహదారికి 800 మీటర్ల దూరంలో ఏటిసి సెంటర్ను నిర్మిస్తున్నామని, యువతను సాంకేతిక రంగంలో తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులు నియోజకవర్గ కేంద్రంలో ఏటిసి సెంటర్ను ఏర్పాటు చేశారన్నారు. ఏటిసి సెంటర్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్, డివిజన్ సర్వేయర్ విఠల్, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ గోవుల రవాణా చట్టరీత్యా నేరం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 4:** గోవధ చట్టరీత్యా నేరమని అక్రమంగా గోవులను రవాణా చేసిన వధించిన చట్టపరమైన చర్యలు ఉంటాయని, పశువుల విక్రయదారులు, వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా జి.బక్కయ్య అన్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ముస్లిం మతపెద్దలతో ముందస్తుగా పశువధకు సంబంధించిన నియమాలు గురించి వారికి వివరించారు.ఈ సందర్భంగా డాక్టర్ బక్కయ్య మాట్లాడుతూ గోవధ అనేది చట్టరీత్యా నేరంమని అక్రమ రవాణా గోవుల వాహనాలు కనిపిస్తే 100కు ఫోన్ చేయాలని సూచించారు. పట్టుకున్న గోవులను పోలీస్ వారు సురక్షితంగా రిజిస్టర్ గోశాలకు తరలించాలని అక్రమ రవాణ చేస్తు,అమ్మిన,కొన్న వారిమీద కేసు నమోదు చేయాలన్నారు.అనంతరం స్థానికంగా ఉన్న పశువధశాలను తనిఖీ జరిపారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా మనీషా,డాక్టర్ గంగప్రసాద్,నరేష్ రెడ్డి,అశోక్, పశువైద్య సహాయక సిబ్బంది మురళి, రాజేష్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి దేవాలయ వార్షికోత్సవం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 4:** మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంగడి బజార్ లో గల వాసవి దేవాలయ 45వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్థాపిత కలశపూజ, నవగ్రహ పూజ, పూర్ణహుతి, పంచామృత అభిషేకం తదితర కార్యక్రమాలు అధ్యక్షులు మైలారపు రాంబాబు సంతోషిని దంపతుల ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, వాసవి దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మి రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు చకినం కేదార్నాథ్, చింత లవకుమార్, చిట్టిమిల్లి శ్రీనివాస్, చాడ చంద్రకుమార్, గంప శ్రీనివాస్, బండారి హరికృష్ణ, నరేంద్రుల రవి, ఎలగందుల సంతోష్, బండారి గోపి, సాయిరామ్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 4:** మెట్ పల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వంరస్వామి ఆలయ షష్టమ వార్షి కోత్సవ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధ వారం వెంకటేశ్వర ఆలయం లో వేదమంత్రాలతో యాగశా ల ప్రవేశం, హెూమమం పూర్ణాహుతి తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం సాయంత్రం విష్ణు సహస్ర నామ పారాయణం, నిత్యవిధి, నిత్య హెూమం, పూర్ణాహుతి బలిహరణం, తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమం జరిగింది. గురువారం శ్రీ భూనీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవం ఘనంగా జరుగుతుందని, పట్టణ, గ్రామీణ ప్రజలు స్వామివారి దివ్య ఆశీస్సుల కొరకు కళ్యాణానికి హాజరు కావాలని నిర్వాహకులు స్వామివారి కటాక్షం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మహాజన్ నర్సింలు , దొంతుల రాజ్ కుమార్ ,మహాజన్ శివకుమార్ , మంచాల రవీందర్, భక్తులు కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును సందర్శించిన జిల్లా కలెక్టర్



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూన్ 4:** గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామంలో జరుగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. బుధవారం గ్రామంలో నిర్వహిస్తున్న సదస్సుకు ఆర్డిఓ మధుసూదన్ తో కలిసి జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. రైతులు తమ సమస్యలపై అర్జీలు సమర్పించాలని, అధికారులు అర్జీలపై పూర్తి విచారణ జరిపి న్యాయం చేస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. గొల్లపల్లి తహసీల్దార్ వరందన్, ఆర్ఐ అనూష, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం.



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 4:**మండలంలోని వెంపేట గ్రామంలో 19వ గంగామాత శివపార్వతుల కళ్యాణ మహొత్సవ బుధవారం గంగపుత్ర కమిటి వారు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కళ్యాణ మహొత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో కల్లెడ గంగాధర్,పల్లికొండ గంగ నర్సయ్య,సుంకేటా ముత్యాలు,కల్లెడ ధర్మయ్య,పల్లికొండ మురళీ,పల్లికొండ శ్రీను,కల్లెడ నరేశ గంగపుత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో సిపిఐ మహాసభల ప్రచారం




**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 4:** కోరుట్ల పట్టణంలో బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభల సందర్భంగా ప్రచార రథంతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈనెల 13న జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంగా కోరుట్ల పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలలో దేశంలో రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన కార్మికుల ఉద్యోగుల హక్కుల కోసం చర్చలు జరిపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నారని, కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, మునుగోరి హనుమంతు, వెన్న మహేష్, ఏ రాధ, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ టీవీ, ఇంటర్నెట్ స్తంభాల గణన చేపట్టాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 4:** మెట్ పల్లి డివిజన్ వ్యాప్తంగా రెండు మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయితీలు మరియు అన్ని గ్రామాల్లో విద్యుత్ స్తంభాలను తమ నెట్వర్క్ విస్తరణకు వాడే కేబుల్ టీవీ ఆపరేటర్లు, ఇంటర్నెట్ ప్రొవైడర్లు తప్పనిసరిగా పోల్ టాక్స్ చెల్లించాలని మెట్ పల్లి డీఈ గంగారాం కోరారు. బుధవారం డివిజన్ లోని కేబుల్ టీవీ ఆపరేటర్లు, ఇంటర్నెట్, బ్రాడ్ బ్యాండ్ ప్రొవైడర్లు, ఆపరేషన్ ఇంజనీర్లతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి స్తంభానికి వివిధ కంపెనీలకు చెందిన కేబుల్స్ కట్టి వాడుతున్నందున నిజాయి తీగా పట్టణాల్లో స్తంభం ఒక్కంటికి రూ.20, గ్రామాల్లో రూ.15 చెల్లించాలని కోరారు. విద్యుత్ సిబ్బంది, సర్వీసు ప్రొవైదర్లు సంయుక్తంగా రీసర్వే నిర్వహించాలని ఆదేశించారు. స్తంభాలకు అడ్డదిడ్డంగా కేబుల్స్ లాగి కట్టడం వలన సిబ్బంది ఎక్కడానికి వీలు కాక ప్రమాదాలు జరుగుతున్నాయని, పట్టణ సుందరీకరణ దెబ్బతింటుందని, వీటిని సక్రమంగా ఒక ప్రత్యేక క్లాంప్ బిగించి అందులోనుండి అన్ని వేర్లు లాగాలని, నెల రోజుల్లో ఈ పనులు జరగాలని సూచించారు. ఈ సమావేశంలో ఏడీఈలు మనోహర్, రఘుపతి, ఏఈలు అమరేందర్, రవి, అజయ్, సత్యనారాయణ, శ్యాం, అర్జున్, అశోక్, భూమేశ్వర్ మరియు నెట్వర్క్ ప్రొవైడర్లు ప్రవీణ్, మానుకల గంగాధర్, గంగాశ్రీనివాస్, శ్రీధర్, సుభాష్, కాశిరెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4 :** జూన్ 15 తారీఖున కరీంనగర్ కళాభారతిలో జరగబోయే పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది .ఈ పాటల పల్లకి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కవులు, కళాకారులు పాల్గొననున్నారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి కళాభారతి వరకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మలు కోలాటం ఒగ్గుడోలు,బోనాలు, డప్పులు అనేక కళారూపాలతో భారీ ఎత్తున ర్యాలీ ఉంటుందని ప్రముఖ కవి గాయకులు నేర్నాల కిషోర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు,వరంగల్ రవి,గ్యార యాకన్న, గడ్డమీది సంపత్ పొన్నాల విష్ణు, పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరీ రాజు లడ్డు,బాలు,నమిండ్ల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## 10న వసుంధర విజ్ఞాన వికాస మండలి

# వార్షికోత్సవ వేడుకలు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4. :** వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 10న హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో నిర్వహించడం జరుగుతుందని వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వేడుకలకు గాను ముఖ్య అతిథులుగా రమణాచారి ఐఏఎస్ మాజీ అధికారి. వైస్ ఛాన్సలర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గంట చక్రపాణి, గౌరవ అతిథులుగా మామిడి హరికృష్ణ, ఏనుగు నరసింహారెడ్డి బి వి శ్యాంప్రసాద్ లాల్, ప్రత్యేక ఆహ్వానితులుగా నామోజు బాలా చారి తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి, మరియు సినీ నటులు తాగుబోతు రమేష్ రచ్చ రవి తోపాట రాయన్న రమేష్ ,గంట వెంకటరమణారెడ్డి, జక్కుల దామోదర్ తోపాటు సభా నిర్వహణ దేవి లక్ష్మీ నరసయ్య కర్క శ్రీధర్ రెడ్డి కోల మాధురి తదితరులు తదితరులు పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఇందులో కర్క ముత్తారెడ్డి కవితా పురస్కారం అవార్డు, చదువు మల్లారెడ్డి పుడమిపుత్ర అవార్డు, చంద్రమోహన్ స్మారక విద్య పురస్కారం, స్ఫూర్తి పురస్కారాల అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని చదువు వెంకటరెడ్డి, కట్కూరి శంకర్, గుడి కందుల భూమయ్య తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములుకు ఘన నివాళులు




**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 4:** మాజీ ఎమ్మెల్యే, సుప్రీంకోర్టు అడ్వకేట్, కొమిరెడ్డి రాములు జయంతి కార్యక్రమాన్ని బుధవారం తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్, సెక్రటరీ విజారత్ అలీలు మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 4 :** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 24 మంది లబ్దిదారులకు రూ.6లక్షల 15 వేల 500 విలువ గల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 10న పుడమిపుత్ర అవార్డు అందుకోనున్న "సాన"



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4. రైతు, జంతు ప్రేమికుడు, సానా రామకృష్ణారెడ్డికి ఈనెల 10న హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్లో పుడమి పుత్ర అవార్డును వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అందజేయనున్నారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ కు చెందిన పుడమిపుత్ర అవార్డుకు జూరీ కమిటీ ఎంపిక చేశారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో చదువు మల్లారెడ్డి స్మారక ఉత్తమ రైతు పుడమిపుత్ర పురస్కారానికి జ్యూరీ కమిటీ ఎంపిక చేసినట్లు మధు ధర్మ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ప్రముఖులైన గంట చక్రపాణి రమణాచారి మామిడి హరికృష్ణ ఏనుగు నరసింహారెడ్డి శ్యాం ప్రసాద్ లాల్ ల చేతుమీదుగా అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రామకృష్ణారెడ్డి ఎంపిక పట్ల నల్లవెల్లి శంకర్, జబ్బార్ ఖాన్, అనవేన లక్ష్మి రాజం, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. రామకృష్ణారెడ్డిని ఎంపిక చేసిన మధు ధర్మ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్వంత ఇంటి కళ నిజమైన వేళ



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 04:** వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ 45 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ముగ్గుపోసి,కొబ్బరికాయ కొట్టిన ప్రణవ్.10 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న కళ నిజమైన వేళ సంతోషంలో సిఎం రేవంత్ రెడ్డి,సంబంధిత మంత్రులకు,ప్రణవ్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘు పాల్ రెడ్డి, ఎండి సాహెబ్ హుసేన్,జగన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షల వెల్లువ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 4:** సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు సంఘాల ప్రతినిధులు సుడా స్టాఫ్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ ప్రతినిధులు అంతడుపుల శ్రీనివాస్, కొమురోజు కృష్ణ, మూల మహేందర్ రెడ్డి, కట్ట సంతోష్ తదితరులు కాంగ్రెస్ నాయకులు సుడా స్టాఫ్ వేడుకలు జరిపారు.

# టీబీజీకేస్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిరసన దీక్ష



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4.** సింగరేణిలో వైద్యపరంగా రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు డాక్టర్లు మరియు కొత్తగూడెం గోదావరిఖని ఆస్పత్రులను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు గా ఏర్పాటు చేయడం తదితర అంశాలపై కార్మికులకు అన్ని విధాలైన సౌకర్యాలు మరియు వైద్యం అందించాలన్న డిమాండ్ మేరకు తెలంగాణ కార్మిక సంఘం కొత్తగూడెంలోని కేంద్ర కార్యాలయం ముందు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. టీబీజీకేఎస్ యూనియన్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన దీక్ష కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి మరియు సెంట్రల్ కమిటీ నాయకులు 11 ఏరియాలో వైస్ ప్రెసిడెంట్లు వివిధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నాయకులందరికీ ప్రారంభింపజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ వైద్యుల కొరత కారణంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సింగరేణి డబ్బులు కూడా దుర్వినియోగం దుబారా మరియు వృధా అవుతున్నాయని పేర్కొన్నారు కార్పొరేట్ ఆసుపత్రులు కార్మికులు వారి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వెళితే అదనంగా డబ్బులు వసూలు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారని దుయ్యబట్టారు లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన పరికరాలు పనిచేయడం లేదని పర్మినెంట్ టెక్నీషియన్లను నియమించడంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పాలనలో కార్మికులకు మెరుగైన వైద్య సాయం ముఖ్యంగా తల్లిదండ్రులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అవకాశం కల్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మరొక ముఖ్య అతిథులు మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు పాల్గొని సింగరేణి సి అండ్ ఎండి సత్వరమే స్పందించి వైద్యరంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో టిఆర్ఎస్ టీబీజీకేఎస్ ఐక్యంగా ఉద్యమించడం జరుగుతుందన్నారు అనంతరం కేంద్ర కార్యాలయానికి వెళ్లి డైరెక్టర్ పా కొప్పుల వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో అర్జీ త్రీ ఏపీ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంతరావు వీరగోని సంతోష్ ఏఎల్పి పిట్ సెక్రెటరీ వివి గౌడ్ అసిస్టెంట్ ప్రింట్ సెక్రెటరీ క్రాంతి యాదవ్ నాయకులు వెంకటేష్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 04:** వీణవంక మండల పరిధిలోని కనపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తహశీల్దార్ రజిత అన్నారు.బాబు అన్నారు. బుధవారం కనపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ రజిత రైతులు దరఖాస్తు లను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకున్నారు.వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రైతుల సమస్యలన్నీ సునాయాసంగా పరిష్కారం అవుతాయని భూభారతిలో ప్రతి సమస్యకు పరిష్కార ఉందని అన్నారు .ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి లో రైతులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలని భూ సమస్య ఉన్న ప్రతి ఒక్క రైతు ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రవి,నర్సయ్య , మాజీ సర్పంచ్ రమేష్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీ పాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, ప్రసాద్,రైతులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్ళిన అధికారికి ఆత్మీయ సన్మానం



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో రెస్క్యూ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహించి నైనీ బ్లాక్ ప్రాజెక్ట్ అధికారి గా వెళ్ళుతున్న బి.మాధవ రావ్ ని జిఎం కార్యాలయంలోని కన్ఫెరెన్స్ హాల్ నందు అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు ప్రాజెక్ట్ అధికారి గా బదిలీ వెళ్ళుతున్న చోట కూడా ఇదే విధమైన పని విధానాన్ని అవలబించి మంచి పేరు తెచ్చుకోవాలని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు అన్నారు. ఈ కార్యక్రమములో ఏజెంట్ వకీల్ పల్లి ఏ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, రెస్క్యూ సూపరింటెండెంట్ జి.రాజేందర్ రెడ్డి, ఎస్ఇ బేస్ వర్క్ షాప్ జనార్ధన్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, మరియు ఐటీ ప్రోగ్రామర్ అశ్వని తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ వార్ ఆధ్వర్యంలో మాలల విద్య వైద్యం ఎంపవర్మెంట్ పై అవగహన

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4 :** భీమ్ వార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నీరుడి ప్రశాంత్ ఆధ్వర్యంలో మాలల విద్య, వైద్యం, ఎంపవర్మెంట్ ఆర్థిక స్థితిగతుల అవగహాన సదస్సులో భాగంగా గత 10 రోజుల నుండి వివిధ జిల్లా పర్యటన చేస్తూ బుధవారం రోజున మంథని మండలం,ఎక్లాస్ పూర్ గ్రామంలో మాల యువకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా యువకులను ఉద్దేశిస్తూ మాలలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని దానికి సంబందించిన అవగాహన, చైతన్యం పెంపొందించుకోవాలని తెలియజేయడం జరిగినది. మాల యువతి, యువకులకు రాజ్యాంగ బద్ధంగా సంక్రమించే అన్ని విషయాల్లో భీమ్ వార్ సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేయడం జరిగినది. మాలల విద్య, వైద్యం, ఎంపవర్మెంట్ కోసం భీమ్ వార్ సంఘం ముందుండి పోరాటం చేస్తుందని హామీ ఇవ్వడం జరిగినది.

# సమాజానికి దిక్సూచి జర్నలిజమే..!



**చురకలు ప్రతినిధి,వరంగల్, జూన్ 04 :** సమాజానికి దిక్సూచి జర్నలిజమేనని జర్నలిజం వృత్తి ఏంతో బాధ్యతాయుత మైనదని కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్, రాజకీయ విశ్లేషకులు తిరునహరి శేషు అన్నారు. సీనియర్ జర్నలిస్టులు జక్కుల విజయ్ కుమార్, జన నిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్ కో-ఆర్డినేటర్లుగా నిర్వహించిన జర్నలిస్టుల శిక్షణా శిబిరం బుధవారం కాశీబుగ్గ స్కాలర్స్ పబ్లిక్ స్కూల్ జరిగింది. ఈ సందర్భంగా తిరునహరి శేషు హాజరై ప్రారంభోప న్యాసం చేశారు. పాలకులకు, ప్రజలకు వారధిగా పత్రికలు ఉండే క్రమంలో జర్నలిస్టులు బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు. సమాజంలో మరుగనపడ్డ సమస్యలను, వివిధ అంశాలను వెలికితీయడంలో జర్నలిస్టు తమదైన శైలిలో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. సోషల్ మీడియా ప్రభావం పేరుగుతున్న నేపథ్యంలో నేటితరం జర్నలిస్టులు మరింత అప్రమత్తంగా ఉండటంతోపాటు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి శిక్షణా శిబిరాలు భవిష్యత్తులో కొనసాగించాలని అన్నారు. నిర్వాహకులను అభినందిం చారు.

**వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి....**

కేయూ జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నర్సింహరాములు మారుతున్న కాలానికనుగుణంగా జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని కేయూ జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నర్సింహరాములు అన్నారు. వార్తలు, స్టోరీలు, వార్తాసేకరణ, శీర్షికలు, లీడ్, సూపర్ లీడ్, వాక్య నిర్మాణం తదితర అంశాలపై ఈ క్లాసు లో చర్చించారు. జర్నలిజం పరిణామా క్రమాన్ని వివరించారు. పత్రికా రంగంలో నాటికి నేటికి వచ్చిన మార్పులను, ఆ మార్పులకనుగుణంగా నేటితరం జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, వివిధ మండలాలు, ప్రాంతాల నుంచి నుంచి వర్కింగ్ జర్నలిస్టులు హాజరై శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. స్కాలర్స్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ వెంకటరత్నం, పి. సురేందర్, కిరణ్, స్వామిదాస్, ఆర్. శ్రీనివాస్, శంకర్, కె. వెంకన్న ,రాజేందర్, రవి కుమార్, సాయి, సందీప్, వెంకటేశ్వర్లు, గణేష్, మధు, నరేష్, యాకూబ్, కె. రాజేందర్, పి. శ్రీనివాస్, సుమన్, రాణా ప్రతాప్, తరుణ్ తేజ్, మోహన్, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సహాయ సహకారాలు అందించిన ప్రతి రైతుకు కృతజ్ఞతలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4.:** కన్నాల వ్యవసాయ పరపతి సంఘంలో గల ప్రతి రైతుకు పేరుపేరునా ధన్యవాదాలు అని కన్నాల సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కన్నాల సింగల్ విండో పరిధిలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మరియు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కా సింగ్ ఆదేశాల మేరకు 11 వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ 11 కేంద్రాల్లో 1,36,000, క్వింటాళ్ల వరి ధాన్యం మొత్తం 2199 మంది రైతుల నుండి వరి ధాన్యం సేకరించడం జరిగిందని స్పష్టం చేశారు. వీరికి గాను 32 కోట్ల 15 లక్షల రూపాయల ఆయా రైతుల ఖాతాలోకి వేయడం జరిగిందని స్పష్టం చేశారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏ రైతుకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని మనోహర్ రెడ్డి అన్నారు. అకాల వర్షాలు పడ్డ రైతుకు ఇబ్బంది కలగకుండా పూర్తిస్థాయిలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అలాగే ఆయా వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించడం జరిగిందని అన్నారు. తనకు సహకరించిన ప్రతి రైతుకు అధికారులకు సింగల్ విండో సిబ్బందికి మనోహర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమాజాన్ని మార్చే సత్తా మహిళలకు ఉంది



**చురకలు ప్రతి కమాన్ పూర్ (మంథని) జూన్ 4:** సమాజాన్ని మార్చగలిగే సత్తా మహిళలకు ఉందని, మహిళలనుకుంటే ఏదైనా సాధిస్తారని రేగొండ మండలం ఎస్సై సాకాపురం దివ్య పేర్కొన్నారు. బుధవారం చందనాపూర్ పాఠశాలలో చదువుతున్న మంథని మండలం బెస్తపల్లి గ్రామానికి చెందిన ధర్మాజీ శ్రీజ, ధర్మాజీ శృతి విద్యార్థినీలు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు, బెస్తపల్లి గ్రామానికి చెందిన మహిళా ఎస్సై సాకపురం దివ్య వారిని అభినందించి, ఘనంగా శాలువతో సన్మానించి సత్కరించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పెన్నులు బహుమతి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ... కష్టపడితేనే జీవితంలో అనుకున్నది సాధించవచ్చుని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి, దుబ్బపల్లి, చందనాపూర్ గ్రామ గంగపుత్ర కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి కోసం నిరంతరం

# శ్రమిస్తున్న ఎంపీ వంశీకృష్ణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4.:** ఏడాదిలోనే పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడంలో తనదైన శైలి ప్రదర్శించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎంపీ పని తీరును పలువురు ప్రశంసిస్తున్నారు. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు వునుకొండ శ్రీధర్ పటేల్ ఆధ్వర్యలో వంశీకృష్ణ ఎంపీగా గెలిచి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ఎంపీలకు భిన్నంగా గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలిచిన వెంటనే ప్రజలతో సన్నిహితంగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నాడని అన్నారు. కరోనా టైంలో నిలిచిపోయిన ఎక్స్ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను మంచిర్యాల, పెద్దపల్లి, రామగుండం, ఓదెల స్టేషన్లలో నిలిచేలా కృషి చేశారని, జాతీయ రహదారుల పనుల వేగవంతం కోసం ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నాతన్నారు. సింగరేణి కార్మికుల, ఎన్ టి పి సి కార్మికుల సమస్యలపై పార్లమెంటులో మాట్లాడారని గుర్తు చేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పింఛన్ పదివేలకు పెంచేలా సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉనుకొండ శ్రీధర్ పటేల్, సయ్యద్ సజ్జద్, భూమయ్య, శ్రీనివాస్, రాజేశం, ఫయాజ్, రవి, రాజేష్, నాగరాజ్, దేవేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లింగాల శివారు భూమి మార్కెట్ యార్డ్ కు కేటాయించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4 :** కమాన్ పూర్ మండలం నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాల సర్వే నంబర్ 84 లో గల 8 ఎకరాల 30 గుంటలు భూమిని మార్కెట్ యార్డ్ కు కేటాయించాలి అని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేయడం జరిగిందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు నాగారం మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు తెలియజేశారు. ఈ మేరకు వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయమై మంత్రి శ్రీధర్ బాబుకు దృష్టికి తీసుకెళ్లగా ఆయన జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో కు కూడా తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇట్టి భూమిని గతంలో కూడా సింగరేణి సంస్థ భూనిర్వాసితుల కొరకు పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు. కాగా వ్యవసా గిడ్డంగికి మరియు మార్కెట్ యార్డ్ కు ప్రభుత్వ భూమి లేనందున ఇక్కడి భూమిని మార్కెట్ యార్డ్ మరియు గిడ్డంగికి కేటాయించాలని గతంలో మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి ఆదేశాల మేరకు ఈ భూమిని రెవెన్యూ అధికారులు పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతికి భూభారతి సమావేశంలో తెలియజేయడం జరిగింది అని తెలిపారు. వీరి వెంట సాగి శ్రీనివాసరావు , గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లంచం డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావు సస్పెండెడ్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) జూన్-04:** ట్యూబోక్టమి పేషేంట్ వద్ద లంచం డబ్బులు డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావు ను సస్పెండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని సామాజిక ఆసుపత్రి లో మత్తు మందు ప్రత్యేక వైద్యునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ రావు రచ్చపల్లి గ్రామానికి చెందిన పేషంట్ కొడాలి భాగ్య నుంచి ట్యూబోక్టమి నిర్వహించేందుకు 5000 రూపాయలు లంచం డిమాండ్ చేస్తూ దొరికిపోయారని, ఆ డాక్టర్ పై పలు ఫిర్యాదులు ఇప్పటికే నమోదైన నేపథ్యంలో సదరు మత్తుమందు డాక్టర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## పేదలకు ఉచిత న్యాయ సహాయం

### -సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ మతి వి.భవాని



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) జూన్ 4 :** మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన పేదలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు మంథని సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ మతి వి.భవాని పేర్కొన్నారు.మంథని మండలం గుజపడుగు గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడిన వారు ఈనెల 14 న నిర్వహించనున్న లోక్ అదాలత్ లో రాజీకి అవకాశం ఉన్న కేసులను ఇరు వర్గాల మధ్య అవగాహన తో పరిష్కరించే అవకాశాన్ని వీనియోగించుకోవాలని కోరారు.పేద ప్రజలు న్యాయ సహాయం కోసం కోర్టులకు రావచ్చని పేర్కొన్నారు,బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోతం రెడ్డి పౌరుల హక్కులు,భాద్యతలు,చట్టాల పట్ల అవగాహన కల్పించారు,తహసీల్దార్ కుమార స్వామి భూభారతి,భూ చట్టపరమైన అంశాల పట్ల అవగాహన కల్పించారు,మంథని ఏస్.ఐ డి.రమేష్ సైబర్ చట్టాలు,మారక ద్రవ్యాలపై మాట్లాడారు,న్యాయ వాదులు శశిభూషణ్ కాచె,కటకం శ్రీ నివాస్ రైతు సంబంధించిన చట్టపరమైన ఆశాలపై మాట్లాడారు. పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,లోక్ అదాలత్ సభ్యులు కనుకుంట్ల స్వామి తోపాటు మహిళలు,రైతులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్




చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 4: ఎండపల్లి మండలంలోని గొడిశెలపేట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని భూ సమస్యలేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం2025 మరియు భూభారతి నియమావళి2025 అమలుకు సంబంధించి జూన్ 3, 2025 నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేయబడ్డాయన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు. జగిత్యాల జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ లోని అన్నీ మండలాల రెవెన్యూ గ్రామాలలో జూన్ 3, 2025 నుండి జూన్ 20, 2025 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నాయన్నారు. ఈ సదస్సులలో అధికారులు గ్రామాల వారీగా సందర్శించి, రైతుల భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారని, రైతులు తమ భూ సమస్యల దరఖాస్తులతో పాటు సంబంధిత పత్రాలను సమర్పించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లాలో జూన్ 3 నుండి జూన్ 20 వరకు జరగబోయే రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ రెవెన్యూ గ్రామాల వారీగా రూపొందించాలని, మరియు అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎండపల్లి తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీఓ నరేష్, ఆర్ఐ అన్వేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా

# పదవీ బాధ్యతల స్వీకరణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4.** సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా నియమితులైన సి.ఆర్. భాను ప్రసాద్ రావు రామగుండం-3, అడ్రి యాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు కు రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భం గా పలువురు విభాగాధిపతులు, అధికా రులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియ జేశారు.

# హైదరాబాద్ తాగు నీటి సరఫరా కలుషితం కావడం లేదు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, జూన్ -04:** ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ మహా నగరానికి సరఫరా చేసే త్రాగు నీటిలో ఎటువంటి కలుషిత పదార్థాలు లేవని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ డి.వేణు, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ సైట్ ఇంజనీర్ , సంబంధిత అధికారులతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి సరఫరా చేసే త్రాగు నీటి ముందుగా హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ సైట్ ఇంజనీర్ తో కలిసి పరిశీలించి అవసరమైన పరీక్షలు నిర్వహించి, హైదరాబాద్ కు పంపే త్రాగు నీటిలో ఎటువంటి కలుషిత పదార్ధాలు కల్వడం లేదని సైట్ ఇంజనీర్ రిపోర్ట్ ఇచ్చారని, శుభ్రమైన త్రాగునీటి సరఫరా హైదరాబాద్ నగరానికి ఎల్లంపల్లి నుంచి సరఫరా చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ కు సంబంధించి సుమారు 70 ఎకరాల అసైన్డ్ భూమి కబ్జా కు గురైనట్లు, ఇక్కడ ఎటువంటి అనుమతులు లేకుండా చేపల చెరువు (ఫిష్ పాండ్) వేసినట్లు గమనించామని, ప్రభుత్వ భూముల కబ్జా చేసి చేపల చెరువు వేసిన వారి పై పోలీస్ కేస్ నమోదు చేశామని, 70 ఎకరాల ప్రభుత్వ భూమిని మళ్ళీ స్వాధీనం చేసుకోవాల్సిందిగా ఈఈ నీటి పారుదల శాఖ అధికారికి ఆదేశాలం జారీ చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మోటార్ల ద్వారా నీటి లిఫ్ట్ చేసి చేపల చెరువులో కలుపుతున్నారని, మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని మత్స్య శాఖ అధికారులు ఎన్.పి.డి.సి.ఎల్.కు సమాచారం అందించారని, అక్రమంగా జరుగుతున్న నీటి ఎత్తిపోతల వ్యవస్థ పూర్తి స్థాయిలో తొలగించేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.

# భూభారతి చట్టంతో ప్రతి రైతుకు న్యాయం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 4 :** భూభారతి చట్టంతో ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వేణు అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలంలోని లింగాల గ్రామంలో భూభారతి సదస్సు తహసిల్దార్ ముస్త్యాల వాసంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశౌ ఎట్టిన భూ భారతి చట్టంలో భూమి యజమానికి అప్పీలు చేసుకునేందుకు కొత్తగా అప్పీలు వ్యవస్థను ఏర్పాటు చేసింది. తహసీల్దార్లు జారీచేసే పాసు పుస్తకాల్లో లేదా భూ మి పై ప్రజలెవరికైనా అభ్యంతరాలుంటే రెవెన్యూ డివిజనల్ అధికారి(అర్డీఓ)కి అప్పీలు చేసుకునేందుకు భూ భారతి చట్టంలో సెక్షన్ 15, నిబంధన 14 ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించింది అని పేర్కొన్నారు. %ళి58% రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీఓ) ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ లకు రెండో దశలో అప్పీలు చేసుకోనేందుకు అవకాశం కల్పించింది అని ఆర్డిఓ అన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీఓ చేసిన మ్యుటేషన్లపై లేదా రెవెన్యూ డివిజనల్ అధికారిఆర్డీఓ చేసిన సాదా బైనామాల క్రమబద్ధీ కరణ పై ఎవరికైనా అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ లకు అప్పీలు చేసుకోవచ్చుని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇచ్చే తీర్పుపై అభ్యంతరాలంటే భూమి ట్రైబ్యునల్లో కూడా అప్పీలు చేసుకోనేందుకు అవకాశం కల్పించింది అన్నారు. భూమి యజమాని రూ.300 రుసుం చెల్లించి దరఖాస్తు చేస్తే పట్టాదారు పాసుపుస్తకు జారీ చేస్తారు అన్నారు. భూమి యజమాని లైసెన్స్ డ్ సర్వేయర్ సర్వే చేయించుకొని పటం తయారు చేయించుకోవాలి పేర్కొన్నారు. మండల సర్వేయర్ దాన్ని సరిచూసిన తర్వాత పట్టాదారు పాసు పుస్తకాలులో పటాన్ని నమోదు చేస్తారు స్పష్టం చేశారు. సాదా బైనామాల క్రమబద్ధీకరణకు ధరణి చట్టంలో ఎలాంటి నిబంధన లేదు. దీనివల్ల వాటి హైకోర్టు స్టే విధించింది అన్నారు. ఈ సదస్సులో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు మాజీ సర్పంచ్ సాగి శ్రీధర్ రావు నాయకులు సాగి శ్రీనివాసరావు గడ్డం శ్రీనివాస్, ఆర్ ఐ స్రవంతి,సీనియర్ అసిస్టెంట్ సతీష్, ఏ ఎస్ ఐ ఖ లీల్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్లు గోస్కుల రజిత, శ్రీనివాస్ , రంజిత్ రాజేందర్ రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్ కట్ట కుమార్ ధరణి ఆపరేటర్ ప్రదీప్ మీసేవ ఆపరేటర్ తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న

# కరీంనగర్ అర్బన్ తహసీల్దార్

### -పట్టించుకోని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 04 :** గత 29 డిసెంబర్ 2023 వ సంవత్సరంలో ఇచ్చిన కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రము అర్బన్ ఎమ్మార్వో ఆఫీస్ లో ఇచ్చి 17 నెలలు గడుస్తున్న ఇంతవరకు సర్టిఫికెట్ ఇవ్వకపోగా దానికి సంబంధించిన మేము పెట్టిన ఒరిజినల్ పేపర్స్ ఇవ్వమని అడిగితే మాకు తెలియదు , ఎవరికైనా చెప్పుకో అని ఇష్టం వచ్చినట్లుగా సమాధానం చెబుతున్నారు.. అంతేకాక చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇస్తే ఆఫీసులో పొడగట్టడమే కాకుండా మరల రీప్రింట్ తీసుకువచ్చిన కూడా నెలలు గడిచిన ఇష్యూ చేయడం లేదు. మరలా వెళ్లి అడిగితే ఒకరిపై ఒకరు చెప్పుతున్నారే తప్ప సరైన సమాధానం ఇవ్వడం లేదు. వీటిపై జిల్లా కలెక్టర్ కి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన కలెక్టర్ స్పందించడం లేదు. ఆఫీసులో కొంతమంది చేతివాటం సాగిస్తున్న కూడా చూసి చూడనట్టుగా వదిలి వేస్తున్నారు..మరి వీరిపై ఎవరు చర్య తీసుకోవాలి.. సామాన్యుల పరిస్థితి ఏమిటి. చెప్పులు అరిగేలా తిరిగినా కూడా కనికరం లేని అర్బన్ ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు.. తెలంగాణ వస్తే ప్రజల బతుకులు మారుతాయి అనుకుంటే ఇంకా అధ్వానంగా అవుతున్నాయి తప్ప ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నది. ఏ రాజకీయ నాయకులైన ఆర్భాటలకే మొదలవుతున్నారు తప్ప నిరుద్యోగులను పట్టించుకోకుండా ఇవి చేస్తాం అవి చేస్తామని ప్రగల్ బాలే పలకడమే తప్ప ఏమి చేసింది లేదని , వీరికి తోడు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు కూడా వత్తాసు పలుకుతూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు.. వెంటనే ప్రభుత్వం స్పందించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ఎమ్మార్వో ఆఫీస్ లు , తనిఖీ చేసి సరైన ప్రభుత్వ అధికారులను నియమించాలని ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు..

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 3.:** ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణను మనమందరం బాధ్యతగా తీసుకుని ఈ విద్యా సంవత్సరం పెద్ద ఎత్తున నూతన విద్యార్థుల ప్రవేశాలు అయ్యేలా చూడాలని ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. పి.ఆర్.టి.యు.టి.ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇటీవలి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రదానం తో పాటు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన బడుల ప్రదానోపాధ్యాయులకు ఎం.బి గార్డెన్స్ లో మంగళవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.సి మాట్లాడుతూ ఈ మండల టాపర్స్ మన బడుల్లో ప్రవేశాలు జరిగేలా అంబాసిడర్స్ గా వ్యవహరించాలని కోరారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన మౌలిక వసతులు,అన్నీ అర్హతలున్న ఉపాధ్యాయ బృందం,నాణ్యమైన విద్యను దృష్టిలో ఉంచుకుని తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపేలా చూడాలన్నారు. ఈ మాసంలో ఒక మహా యజ్ఞంలా తమ, తమ ఆవాస ప్రాంతాల్లో ఘనంగా ప్రచారం నిర్వహించి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా కృషిచేయాలన్నారు. విశిష్ఠ అతిథిగా హాజరైనడి.ఇ.ఓ డి.మాధవి మాట్లాడుతూ ప్రతిభావంతులైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు పి.ఆర్.టి.యు జిల్లాశాఖ ఈ అవార్డుల ప్రధాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. బడి బాట కార్యక్రమాన్ని జిల్లాలో పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా శాఖ అధ్యక్షుడు కర్రు సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి,డి.సి.ఇ.బి సెక్రటరీ వి.హన్మంతు,జిల్లా ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి,సంఘ నాయకులు కరుణాకర్ రెడ్డి,జైపాల్ రెడ్డి, కె.శంకర్,మోహన్ రావు, బి.రవినందన్ రావు,పి.శ్రీధర్ రావు, ఎం.రాజమౌళి, శ్రీనివాస్,పోచయ్య,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.